

2లో

## డిప్యూటీ సీఎం సభ ప్రాంగణ స్థలం పరిశీలన

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 02 బుధవారం సంపుటి : 29 సంచిక : 150

# మధ్యాహ్నం భోజనం పథకం మెనూను కచ్చితంగా అమలు చేయాలి

## - జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ



అగ్ని న్యూస్,ఒంగోలు (జులై 1):

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మధ్యాహ్నం భోజనం పథకం మెనూను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. మద్దిపాడు మండలం గార్లపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్నం భోజనం నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ సహ పంక్తి భోజనం చేశారు. మధ్యాహ్నం భోజనం అమలు పై కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేస్తూ, ప్రతిరోజు ఇలాగే ఉంటుందా, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా,ప్రభుత్వం ఇటీవల సన్న బియ్యం సరఫరా చేస్తున్నారు కదా,సన్న బియ్యంతో భోజనం ఎలా వుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.గతంలో కంటే మెనూ మార్చిన తరువాత ఇప్పుడు బాగా వుందని విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు.కచ్చితంగా వారానికి ఒకసారి మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తహసీల్దార్ ను, ఎంపిడిఓ లను ఆదేశించారు. పాఠశాలలో ఈ సంవత్సరం, ఎన్రోల్మెంట్ ఎలా ఉంది, ఏ తరగతిలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు తదితర వివరాలను జిల్లా కలెక్టర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మధ్యాహ్నం భోజనం పథకం మెనూ ను కచ్చితంగా అమలు చేయాలని, నాణ్యమైన భోజనం ను 2లో

## పెన్షన్ పెంచిన ఘనత సీఎం చంద్రబాబు దే



### - ఎమ్మెల్యే కందుల

అగ్ని న్యూస్,మార్కాపురం (జులై 1): పట్టణం లోని 13 వ వార్డులో మంగళవారం చేపట్టిన సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు.ఈసందర్భంగా మాట్లాడుతూ గతంలో మునుపెన్నడు లేని విధంగా ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందుల్లో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి నెల ఒకటో తేదీన సామాజిక పెన్షన్ కార్యక్రమం 2లో

## అత్యాచార ఘటనలో ముగ్గురు అరెస్ట్




### - వివరాలు వెల్లడించిన డీఎస్పీ

అగ్ని న్యూస్,కొమరోలు (జూలై 1): మండలంలోని తాటిచర్ల మోటు గ్రామంలో మైనర్ బాలికపై అత్యాచారం జరిగినఘటనలో మంగళవారం ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలిస్తున్నట్లు డీఎస్పీ నాగరాజు మీడియాకు తెలిపారు. అత్యాచారానికి సహకరించిన వారిలో మహిళ కూడా ఉందని డీఎస్పీ అన్నారు. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, అత్యాచారం చేసిన ఓ వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేశామన్నారు.

## డిప్యూటీ సీఎం సభ ప్రాంగణ స్థలం పరిశీలన

**మొదటి పేజి తరువాయి ...**

అగ్ని న్యూస్,మార్కాపురం (జులై 1): ఈ నెల నాలుగవ తేదీన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మార్కాపురం పర్యటన ఖరారైంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, తహసిల్దార్ చిరంజీవి తో కలిసి మంగళవారం సభ ప్రాంగణానికి స్థలం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, సీఐ సుబ్బారావు, జనసేన ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్, బిజెపి ఇంచార్జ్ పివి కృష్ణారావు,టౌన్, రూరల్, ఎస్సైలు, సైదు బాబు, అంకమ్మరావులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం పథకం మెనూను కచ్చితంగా అమలు చేయాలి

**మొదటి పేజి తరువాయి ...**

విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. అనంతరం గార్లపాడు గ్రామంలోని రేషన్ షాపును సందర్శించి రేషన్ షాపు వెరిఫికేషన్, ఆన్లైన్ ప్రక్రియను, సరఫరా చేసిన స్టాక్ ను స్వయంగా పరిశీలించి, ఎంతమంది కార్డు దారులు వున్నారు, ఎంత రేషన్ సరఫరా చేసారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జూన్ 1వ తేదీ నుండి రేషన్ షాపుల ద్వారా రేషన్ పంపిణీని చేపడుతున్న నేపథ్యంలో రేషన్ కార్డు దారులందరికి రేషన్ షాపుల ద్వారా రేషన్ పంపిణీ కచితంగా జరగాలన్నారు. అలాగే వృద్దులకు, దివ్యాంగులకు వారి ఇంటి వద్దకే రేషన్ అందించే కార్యక్రమం పటిష్టంగా అమలుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ ఆదిలక్ష్మి, ఎంపిడిఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పెంచిన ఘనత సీఎం చంద్రబాబు దే

**మొదటి పేజి తరువాయి ...**

చేపడుతున్నారని ఇచ్చిన మాటకు కట్టుబడి మూడువేల రూపాయలు ఉన్న పెన్షన్ ను ఒకేసారి నాలుగు వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి దే అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం నాయకులు, 13 వ వార్డ్ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.




## డెంగ్యూ నివారణ జాగ్రత్తలపై అవగాహన ర్యాలీ, మానవహారం



అగ్ని న్యూస్,మార్కాపురం (జులై 1): జూలై నెల 1 వ తేదీన జాతీయ డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా మార్కాపురం లోని జడ్ పి బాలుర ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు, మానవహారము ర్యాలీ ని మార్కాపురం మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఆర్. నాగేంద్రరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ మాట్లాడుతూ డెంగ్యూ నివారణ కు తీసుకోవలసిన జాగ్రతలు తెలియజేస్తూ దోమతెరలు వాడాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి, దోమలు కుట్టకుండా పొడుగు చేతుల చొక్కాలు తోడుక్కోవాలని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ యం యం.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికి నీటి గుంటలు లేకుండా చూసుకోవాలని, చెత్త చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికి నీటి కాల్వలో దోమలు పెరగకుండా ఉండాలంటే కిరోసిన్ ను నీటి నిల్వల మీద చల్లడం గానీ, దోమల మందు పిచికారి చేయడం ద్వారా దోమలు వృద్ధి చెందకుండా నివారించవచ్చని తెలియజేసారు. డెంగ్యూ జ్వరానికి సరియైన పద్ధతిలో తొందరగా చికిత్స తీసుకోవడం ద్వారా మరణాలను నివారించు కోవచ్చని తెలియజేశారు. ఈకార్యక్రమంలో హై స్కూల్ టీచర్స్ రమేష్ ఓ.వీరారెడ్డి, పి డి దామోదర్ రెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు యం కాశయ్య, యం, సత్యనారాయణ రాజు, ఆర్. శ్రీనివాసులు లు పట్టణ పరిధిలోని ఏ ఎన్ ఎం లు, ఆషా వర్కర్లు పాల్గొన్నారు.

## చిన్న బోయలపల్లి గ్రామంలో ఎన్ టి ఆర్ భరోసా పింఛన్లను పంపిణి చేసిన ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జూలై 1):మండలం లోని చిన్న బోయలపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్ టి ఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమాన్ని చిన్న బోయలపల్లి గ్రామంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు స్వయంగా పాల్గొని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లను పంపిణి చేశారు. కూటమి ప్రభుత్వం, చంద్రబాబు నాయకత్వంలో పెంచిన ఎన్ టి ఆర్ భరోసా పింఛన్లను సచివాలయ ఉద్యోగుల ద్వారా ఉదయం 7 గంటల నుండే పంపిణి చేశామన్నారు. వృద్ధాప్య, వితంతు పింఛన్ దారులకు 4వేలు, విభిన్న ప్రతిభావంతులకు 6వేలు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, టీడీపీ కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జులై1): జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పశ్చిమ ప్రాంత ప్రాణదాత రవీంద్ర, ఉదయ్ సూపర్ స్పెషాలిటీ అధినేత ప్రముఖ వైద్యులు డాక్టర్ మన్నే రవీంద్ర కు జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డా. షేక్ ఇస్మాయిల్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతంలో 40 సంవత్సరాల నుంచి నిస్వార్ధంగా ఎంతో మంది పేద ప్రజలకు సేవలు చేస్తూ వారి ప్రాణాలు కాపాడుతున్న ప్రముఖ వైద్యులు మన్నే రవీంద్ర కు జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం చాలా సంతోషకరంగా ఉందనీ అన్నారు. అలాగే డా.వ ున్నే రవీంద్ర సేవాస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. అలాగే రవీంద్ర, ఉదయ్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ప్రముఖ వైద్యులు డా.సందీప్ కు ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డా షేక్ ఇస్మాయిల్ జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఏరియా హాస్పటల్ సూపర్నెంట్ డా యదిద్య కు ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డా. షేక్ ఇస్మాయిల్ జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# సమ్మె నోటీసు అందజేసిన అంగన్వాడీలు



అగ్నిన్యూస్,గిద్దలూరు(జులై1): ఈనెల 9వ తేదీన జాతీయస్థాయిలో కార్మిక సంఘాలు చేస్తున్న సమ్మెలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియుగా సమ్మె చేస్తున్నట్టు గిద్దలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం నందు యుడిసి జాకీర్ హుస్సేన్ కు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గిద్దలూరు ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు డి స్వర్ణకుమారి మున్నా మాట్లాడుతూ కార్మికులకు నష్టం చేకూర్చే కార్మిక లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ఐసిడిఎస్ ను బలోపేతం చేయడానికి సరిపడ నిధులు బడ్జెట్లో కేటాయించాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గత సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, రిటైర్డ్ అయిన అంగన్వాడి వర్కర్కు పెన్షన్, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9వ తేదీన గిద్దలూరు ప్రాజెక్టులో ఉన్న అంగన్వాడీ టీచర్లు ఆయాలు అందరూ సమ్మె చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రమణమ్మ, రత్నమ్మ, సారమ్మ, వెంకట లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

# కౌలు కార్డు ఉపయోగాలపై రైతులకు అవగాహన



అగ్నిన్యూస్,పొదిలి (జులై1): మండలంలోని కాటూరివారి పాలెం( పొదిలి-6) పొదిలి-5 గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ కౌలుకి సాగు చేసుకునే ప్రతి రైతు కూడా తప్పనిసరిగా పంట సాగు హక్కు పత్రం కార్డ్స్ తీసుకోవాలని తెలియచేసారు. ఈ పంట సాగు హక్కు పత్రాలను గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి పొందాలని అలానే ఈ కార్డులు 11 నెలలు మాత్రమే కాల పరిమితి కలిగి ఉంటాయని కావున యజమాని రైతులకి ఎలాంటి నష్టం జరగదని తెలిపారు. కౌలు కార్డు ఉపయోగాలు ఈ పంట నమోదు, అతివృష్టి అనావృష్టి సమయం లలో పంట నష్టపరిహారం ఇన్సూరెన్, అదేవిధంగా పండించిన పంటలను మద్దతు ధర కి అమ్ముకోవడానికి, సబ్సిడీ ద్వారా విత్తనాలు పొందడానికి ఈ పంట సాగు హక్కు పత్రాలు, ఉపయోగపడుతుంది అని వివరించడమైనది. కంది విత్తనాలని విత్తేముందే తప్పనిసరిగా విత్తనశుద్ధి చేయాలి అన్నారు. కిలో విత్తనానికి 8 గ్రాముల ట్రై కోడెర్మా విరిడే లేదా 3 గ్రాములు కార్బండిజం లేదా ఇమిడాక్లోఫ్రిడ్ 5యం ఎల్ కేజీ విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి అని తెలియ జేశారు. ఇలా చేయడం వలన విత్తనం ద్వారా వచ్చే పురుగు తెగుళ్ళ వ్యాప్తి తగ్గించుకోవచ్చు అని తెలియచేశారు. భూసార పరీక్షల వల్ల కలిగే ఉపయోగాలు పచ్చిరొట్ట ఎరువులు వాటి ఆవశ్యకతల గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వి. విజయ శేఖర్,యం పి ఈ ఓ బి.విజయ కుమారి,ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.



# పొగాకు రైతులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది

– జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియ

అగ్నిన్యూస్,ఒంగోలు(జులై1): పొగాకు రైతులు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మద్దిపాడు మండలం గార్లపాడు గ్రామంలో గల పొగాకు కొనుగోలు కేంద్రంను సందర్శించి పొగాకు కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా పొగాకు కొనుగోలు విధానాన్ని గురించి పొగాకు రైతులు మార్క్ ఫెడ్ అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,రైతులతో మాట్లాడుతూ ఎన్ని ఎకరాల్లో పొగాకు పంట వేసారు, ఎకరాకు ఎంత దిగుబడి వచ్చింది, కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు తెచ్చిన బేళ్లను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని పొగాకు రైతులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పది ఎకరాల్లో పొగాకు సాగు చేపట్టడం జరిగిందని, ఎకరాకు 10 నుండి 12 క్వింటాళ్ల పంట దిగుబడి వచ్చిందని,గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్నామని, ఆదుకోవాల్సిన అవసరం వుందని నాగులుప్పలపాడు మండలం, ముప్పాళ్ళ గ్రామానికి చెందిన రైతు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలుగకుండా పొగాకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పొగాకు రైతులు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని,రైతుల వద్ద ఉన్న నల్లబర్లి పొగాకును మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రైతులకు తెలియచేశారు. జిల్లా కలెక్టర్ వెంట మార్క్ ఫెడ్ డిఎం శ్రీ హరికృష్ణ, మద్దిపాడు తహసిల్దార్ ఆదిలక్ష్మి, ఎంపిడిఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

RK అగ్ని న్యూస్ The Power Of Truth
02 బుధవారం , జులై 2025

## నైళకువలు,జాగ్రత్తలు పాటిస్తే వ్యవసాయం లాభసాటి అవుతుంది




అగ్నిన్యూస్,మార్కాపురం(జులై1)పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా విత్తనాలను ఏ విధంగా విత్తుకోవాలి,వేసినటువంటి పైరు కి ఇన్స్యూరెన్స్ ఏ విధంగా ప్రీమియం చెల్లించాలి, వేసుకోబోయే పైరులో ఎటువంటి మెళుకువలు, తగు జాగ్రత్తలు తీసుకోవలెను మార్కాపురం ఏ. ఓ బుజ్జి బాయ్ తెలియ చేశారు. మంగళవారం మండలంలోని వేములకోట, మార్కాపురం అర్బన్ గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బుజ్జి బాయ్ మాట్లాడుతూ కౌలుకు సాగుచేసేటువంటి రైతు సోదరులు వి ర్ ఓ ను సంప్రదించి కౌలు పత్రం తీసుకోవలెను అని కోరారు. పచ్చిరొట్ట ఎరువులని సాగుచేసుకోవాలని ఈ కార్యక్రమంలో భాగంగా ఖరీఫ్ సీజన్ కిసంబంధించి రైతులు వేసినటువంటి పంటని బట్టి సంబంధిత పత్రాలతో సిఎస్ సి కేంద్రాలలో పంటల భీమా పథకం కింద వరి 860 కంది 430, ఎండు మిరప 4500, మినుము 205ఎకరానికి ప్రీమియం చెల్లించి పంటల భీమా పథకం కింద పేరును నమోదు చేయించుకోవాని రైతు సోదరులకు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్, వేములకోట సర్పంచ్,జడ్పిటిసి, సచివాలయ సిబ్బంది, వేములకోట వి ఎ ఎ మల్లికార్జున , మార్కాపురం ఎం పి ఈ ఓ కోటేశ్వరీ, ఆయా గ్రామాల్లో రైతులు పాల్గొన్నారు

## సాంబయ్య సేవలు మరువలేనివి



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జులై1): కమ్యూనిస్టు పార్టీలో ఉంటూ పేద ప్రజల సమస్యల కోసం సాంబయ్య ఎనలేని కృషి చేశారని, ఆయన సేవలు మరువలేనివని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య అన్నారు. మం□ళవారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో సాంబయ్య 11వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభకు ఆవుల యో□య్య అధ్యక్షత వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ సాంబయ్య 1961లో □ం□పాలెంలో జన్మించి వారి కులవృత్తి అయిన వడ్రంగి, కుమ్మరి పని చేసుకుంటూ ప్రైవేటుగా కరెంటు పని నేర్చుకొని గ్రామంలో ఎవరికి అవసరమైన వారి పని చేస్తూ గ్రామంలో ప్రజలకు సహకరించుచూ గ్రామ వెల్ఫేర్ గా విద్యుత్ శాఖ వారు నియమించబడి అంచెలంచలుగా ఎదిగారన్నారు. విద్యుత్ శాఖ లో లైన్మెన్ గా పనిచేస్తూ 2017లో మరణించాడు. సాంబయ్య సీపీఐ సభ్యునిగా చేరి □ం□పాలెంలో పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారన్నారు. పార్టీకి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించా రన్నారు. అయ్యగానపల్లి భూ పోరాటంలో ఎంతో సహకరించాలని అన్నారు. ఈ సభలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, వై వెంకట శివయ్య, సీపీఐ మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, మొగిలి వెంకటేశ్వర్లు, ఎస్కే నీరా, చట్టం వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మండలాన్ని మార్కాపురం డివిజన్ లో కలపండి



- పెరుగుతున్న డిమాండ్
- సబ్ కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన గౌడ సంఘం

అగ్నిన్యూస్,మార్కాపురం(జులై1):మార్కాపురం జిల్లా ఏర్పాటులో భాగంగా జరుగుతున్నటు అనేక విషయ సేకరణలో శ్రీశైలం సున్నిపెంట లాంటి ప్రాంతాలను మార్కాపురానికి అతి చేరువలో ఉన్న కారణంగా,ఈ ప్రాంత జల ఆధారంగా మారబోతున్నటువంటి వెలుగొండ ప్రాజెక్టు యొక్క అత్యంత ముఖ్య భాగమైన కొల్లం వాగు పరిసరాల్లో ఉన్నటువంటి హెడ్ రెగ్యులేటర్ని నంద్యాల జిల్లా ఆత్మకూరు అటవీ శాఖ పరిధి నుంచి తప్పించి మార్కాపురం డి.ఎఫ్.ఓ పరిధిలోనికి తీసుకువచ్చే ప్రయత్నంలో భాగంగా నంద్యాల జిల్లా కేంద్రానికి సుమారు 160 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి శ్రీశైలం మండలాన్ని భౌగోళిక పరిస్థితులన్నిటినీ పరిశీలించి మార్కాపురం జిల్లాలో కలిపే విధంగా చర్యలు తీసుకోవాలనీ మంగళవారం గౌడ సంఘ వర్గీయులు సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ ను కోరారు. మార్కాపురం డివిజన్ కేంద్రం కు అత్యంత సమీపాన(80 కి మీ) ఉన్నటువంటి శ్రీశైలం మండలంలో నివసించే వారందరిలో ఎక్కువ శాతం మార్కాపురం ప్రాంతంలో స్థిర,చర ఆస్తులను కలిగి ఉన్నారనీ,వారి యొక్క పిల్లల విద్యాభ్యాసం కోసం సుదూర ప్రాంతాలైన గుంటూరు విజయవాడ వెళ్లాలంటే వారు ఎన్నో వ్యయ ప్రయాసలు కోర్చుతున్న పరిస్థితి ఉందని అన్నారు.కానీ ఇటీవల కాలంలో శ్రీశైలం మండలం లో ఉన్నటువంటి అనేకమంది తల్లిదండ్రులు ఉన్నత మైనటువంటి విద్యను అందిస్తున్నటువంటి మార్కాపురం లోని వివిధ ఇంటర్మీడియట్, ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ వంటి కోర్సులలో ఇక్కడే చేర్చుతున్నారనీ అన్నారు.హెడ్ రెగ్యులేటరీ ప్రస్తుతం ఆత్మకూరు ఫారెస్ట్ అధికారుల పరిధిలో ఉన్నందున నంద్యాల జిల్లాలో ఉన్నందున భవిష్యత్తులో అనేకమైనటువంటి శాస్త్రీయమైన సమస్యలకు మార్కాపురం జిల్లా ఏర్పడిన తర్వాత అవకాశం ఉందని తమరు అన్ని విషయాల పట్ల సమగ్రమైనటువంటి అవగాహనతో ఆలోచించి విచారించి మార్కాపురం జిల్లాలో శ్రీశైలం మండలాన్ని కలిపి లక్షలాదిమందికి జీవనాధారమైన వెలుగొండ ప్రాజెక్టు ద్వారా వచ్చే సాగు నీరు త్రాగునీరు లకు సంబంధించి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగువిధంగా ప్రభుత్వానికి నివేదికలు పంపి తమ యొక్క రిపోర్ట్ ఆధారంగా మార్కాపురం జిల్లాలో శ్రీశైలం అన్ని కలిపేలా ఈ ప్రాంత వాసుల పైన దయతో చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం గౌడ సంఘ అధ్యక్షులు ఇల్లూరి రంగస్వామి గౌడ్, దొంత లక్ష్మయ్య గౌడు, కంచర్ల నాగార్జున గౌడ్, ఇల్లూరి విజయభాస్కర్ గౌడ్, చింతకుంట్ల రాజశేఖర్ గౌడ్, వేములకొండ శ్రీనివాసులు గౌడు గజ్జ వెంకటేశ్వర్లు గౌడ్, గజ్జ సతీష్ గౌడు, దొంత గురు భూషణం గౌడ్, దంతా రంగారావు గౌడు తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ర వారాహి అలంకరణలో జగదాంబ అమ్మవారు




అగ్నిన్యూస్,మార్కాపురం(జులై1): పట్టణంలో వెలసిన శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి వారి ఆలయంలో వారాహి నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం ఆరవ రోజు జగదాంబ అమ్మ వారిని దుమ్రా వారాహిగా ఆలయ అర్చకులు వేలూరి ఆంజనేయ శర్మ వివిధ పుష్పమాలలతో అందంగా అలంకరించారు. తదుపరి అమ్మవారిని భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదములను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఈదులచెన్నకేశవరెడ్డి, ఆలయ సిబ్బంది వాసు, శ్రీను, శ్రీధర్ పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పంటల సాగు పై అవగాహన కల్పించేందుకే పొలం పొలం పిలుస్తోంది



అగ్నిన్యూస్,తర్లుపాడు(జులై1): మండలంలోని తాడివారిపల్లి, మంగళకుంట గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పి.జ్యోత్స్న దేవి పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పి జ్యోష్న దేవి మాట్లాడుతూ రైతులు పొగాకు పంట సాగు విస్తీర్ణం తగ్గించి,ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచించారు. గత సంవత్సరం ప్రభుత్వం వారు పొగాకు సాగు తగ్గించే విధంగా వ్యవసాయశాఖ, టొబాకో బోర్డు వారి సమన్వయం తో రైతులకు అవగాహన కల్పించినప్పటికీ అధిక విస్తీర్ణంలో సాగుచేసిన రైతులు పంట అమ్ముకోవడానికి ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. కావున రైతులందరూ వాణిజ్య పంటలు విస్తీర్ణం తగ్గించి, మెట్ట పంటలు కంది, మినుము, పెసర, మొక్కజొన్న, సజ్జ, జొన్న, నువ్వులు, కొర్ర సాగుచేయాలని తెలిపారు. మెట్ట పంటలు సాగుచేయట వలన తక్కువ పెట్టుబడి,తక్కువ శ్రమతో అధిక దిగుబడులు పొందవచ్చని తెలియజేశారు. అదే సమయంలో ప్రభుత్వం వారు ప్రకటించే కనీస మద్దతు ధరలకు సకాలంలో అమ్ముకోవచ్చని చెప్పారు.రైతులు తప్పనిసరిగా పంటమార్పిడి చేసుకోవాలని, పంట మార్పిడి చేయుటవలన నేల స్వభావం మెరుగుపడి, పురుగులు, తెగుళ్ళు వ్యాప్తి తగ్గుతాయని వివరించారు. ఖరీఫ్ పంటల భీమా పథకం, కౌలు రైతుల గుర్తింపు కార్డులు జారీ గురించి అవగాహన కల్పించారు. అనంతరం పెసర సాగుచేసిన పొలాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ మస్తానయ్య, పంచాయతీ కార్యదర్శి అనూష, ఏ ఈ ఓ దేవేంద్ర గౌడ్, వి ఏ ఏ గురవయ్య, రైతులు పాల్గొన్నారు.

స్థాపితం : 2001
శ్రీ విద్య కోచింగ్ సెంటర్
బ్రాంచ్ -1 : ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన
బ్రాంచ్ -2 : ఐడియల్ కాలేజి బజార్, మార్కాపురం
నవోదయ కోచింగ్
నవోదయ విద్యాలయంలో ...
6వ తరగతి ప్రవేశం కొరకు శిక్షణ ఇవ్వబడును
నవోదయ / సైనిక్ స్కూల్ కోచింగ్ వలన
విద్యార్థులకు మ్యాథ్స్ పైన గణనీయమైన పట్టు లభిస్తుంది
మరియు లాజికల్ థింకింగ్ అలవడుతుంది.
అడ్మిషన్లు జరుగుచున్నవి
హాస్టల్ వసతి కలదు
DIRECTOR : Ch.Sreedhar, M.A.,B.Ed
Cell : 94407 07022

## సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**- ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**





అగ్నిన్యూస్,మార్కాపురం(జులై1): సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కోరారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మార్కాపురం నియోజకవర్గంలోని క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ల ఇన్చార్జిలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని అయినా కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి ఏడాది లోని తమ హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని ప్రతి విద్యార్థి తల్లులు ఎకౌంట్లో ఒక్కో విద్యార్థికి పదమూడు వేల రూపాయలు జమ చేశారని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల తో వృద్ధులు వితంతువులకు నెలకు 4000 రూపాయలు, దివ్యాంగులకు 6000 రూపాయలు, కిడ్నీ కాలేయం, తలసేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు 10000 రూపాయలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15 వేల రూపాయలు గా మొత్తం గా రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు ఇస్తున్నారని అన్నారు. తమ ఎలక్షన్ల హామీ అయినటువంటి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఇస్తున్నారని అన్నారు. యువతకు 16,347 పోస్టులతో డీఎస్సీ నియామకాలు త్వరలోనే చేపట్టబోతున్నారని, పోలీస్ శాఖలు నియామకాలు జరిపారని, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల మంది ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయని అన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కల్పించబోతున్నారని అన్నారు. రైతు సంక్షేమం కొరకు కేంద్రంతో పాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం త్వరలోనే ప్రారంభం అవుతుందని అన్నారు. అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే న్యాయమైన భోజనం అందిస్తున్నారని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ జాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారని అన్నారు. బుధవారం నుండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామ, వార్డ్ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు తమ తమ పరిధిలోని బూత్ లకు వెళ్లి పాంప్లెట్లను ప్రతి కుటుంబానికి ఇచ్చి తొలి ఏడాది ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల గురించి వివరించాలని సూచించారు. వీటిని ఆయా యూనిట్, క్లస్టర్ ఇన్చార్జులు పర్యవేక్షించి కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి గ్రామ వార్డుల్లో సంపూర్ణంగా జరిగేటట్లు చూడాలని ఆదేశించారు. సంబంధిత వార్డు, గ్రామాలలో ప్రతి కుటుంబానికి దగ్గరకు వెదలి ఫోటోను తీసి వాటిని మై టిడిపి యాప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కాకర్ల శ్రీనివాసులు యాదవ్, ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, డాక్టర్ మౌలాలి, తర్లుపాడు మండల పార్టీ అధ్యక్షులు చిన్నపరెడ్డి, పటాన్ ఇబ్రహీం, పటాన్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



## సంక్షోభం లోనూ ప్రజలకు సంక్షేమం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

– 7 వ వార్డులో పెన్షన్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే ముత్తుముల

అగ్నిన్యూస్,గిద్దలూరు(జులై1): సంక్షోభంలోనూ ప్రజలకు, సంక్షేమాన్ని అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రజలకు వివరించారు. సి యం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెలా ఒకటవ తేదీనే నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గిద్దలూరు పట్టణంలోని 7వ వార్డులోని, కొంగలవీడు రొడ్డులో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఇంటింటికీ తిరిగి, లబ్దిదారులకు పింఛన్లు అందించారు. గత 5 ఏళ్లు జగన్ మోహన్ రెడ్డి పెన్షనర్లను దారుణంగా మోసం చేశారని, రూ.1000 పెంచేందుకు జగన్ రెడ్డికి నాలుగేళ్లు పట్టిందని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో రూ.1000 పెంచిన ఘనత చంద్రబాబుదేనని, ప్రతి నెల 1వ తేదీనే వృద్ధులకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ. 6 వేలు, పూర్తి స్థాయి దివ్యాంగులకు రూ. 15 వేలు పంపిణీ చేస్తూ దేశంలోనే అత్యధికంగా సామాజిక పెన్షన్లు అందిస్తున్న అతి పెద్ద సంక్షేమ రాష్ట్రంగా మన ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. ఇది పేదల ప్రభుత్వం, పేదల జీవితాల్లో వెలుగులు నింపే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావళి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, స్థానిక కౌన్సిలర్ బిల్లా జయలక్ష్మి, బిల్లా రమేష్, మండల తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్ వి రమణ, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



## ఆదర్శవంతమైన పాలన అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది

– ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

అగ్నిన్యూస్,గిద్దలూరు(జులై1): రాష్ట్రంలో నూతన ప్రజా పంపిణీ సరుకుల వ్యవస్థలో భాగంగా రేషన్ షాపుల ద్వారా రేషన్ సరుకులు అందజేసే విధానం సులభతరంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గిద్దలూరు పట్టణం, 7వ వార్డులోని కొంగలవీడు రోడ్డులో రేషన్ షాపును ఎమ్మెల్యే గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ సరుకులు, రేషన్ షాపుల ద్వారా పంపిణి చేయాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని, గత ప్రభుత్వంలో ఆటోల ద్వారా రేషన్ పంపిణీ వలన పలువురికి ఆ వాహనాలు ఎప్పుడు వస్తాయో తెలియక, పనులు మానుకొని మరి వేచి చూసిన రేషన్ తీసుకోలేని పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేద ప్రజలకు రేషన్ పంపిణీ సక్రమంగా ప్రతీ ఒక్కరికి అందించాలనే ఉద్దేశంతో రేషన్ పంపిణి డీలర్ షాపుల ద్వారా అయితే ఉదయం నుండి సాయంత్రం వరకు తమకు వీలు కుదిరినప్పుడు షాపు వద్దకెళ్లి రేషన్ సరుకులు తీసుకోవడం సులభమైన విధానమని ప్రజల అభిప్రాయం మేరకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ప్రజలకు మంచి చేయటమే కూటమి ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్ వి రమణ, స్థానిక కౌన్సిలర్ బిల్లా జయలక్ష్మి, బిల్లా రమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేషావలి, పట్టణ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth




# ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు మించి అమ్మితే కఠిన చర్యలు

- రైతు అదే రోజు ఎరువులు వెనక్కి ఇస్తే క్యాన్సిల్ చేసే అవకాశం ఉంది
- ఎరువులు,పురుగు మందుల డీలర్ల సమావేశంలో ఏ డి ఏ బాలాజీ నాయక్

అగ్ని న్యూస్,మార్కాపురం (జులై 1): విత్తనాలు, ఎరువులు పురుగు మందులను ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల కంటే ఎక్కువ ధరలకు అమ్మిన యెడల వారిపై కఠిన చర్యలు, కేసు ఫైల్ చేయబడునని మార్కాపురం మండల సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్ హెచ్చరించారు. ఎరువుల,విత్తనముల పురుగు మందుల డీలర్స్ తో మంగళవారం స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో మార్కాపురం మండల సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రోజుకు ఆ రోజు డీలర్లు డి బి టి అప్డేట్ చేసుకోవాలనీ, కంపెనీ ఇన్వాయిస్ ప్రింట్ తీసి అందరూ షాపులో ఉంచు కోవాలని, 6 ఏ కేసులు రాకుండా స్టాక్ ఎప్పటికప్పుడు ఎంటర్ చేయాలని సూచించారు. అన్ని పంటల విత్తనాలు మంచి క్వాలిటీ విత్తనాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. కచ్చితంగా లాట్ నెంబర్ తో విత్తనాల బిల్లును రైతులకు ఇవ్వాలని సూచించారు. డి బి టి మిషన్స్ అందరూ చెక్ చేసుకుని ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన ఏడిఏ దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతులు ఎరువులు తీసుకువెళ్లి వద్దని అదే రోజు తిరిగి వెనక్కి ఇస్తే క్యాన్సిల్ చేసే అవకాశం ఉందని తెలిపారు. విత్తనములు వ్యాపారము జరిపినప్పుడు రైతుకు తప్పనిసరిగా రైతు పేరు మీదుగా బిల్ ఇవ్వాలని తెలిపారు. ఎరువులు విత్తనములు స్టాక్ రిపోర్ట్ అడిగినప్పుడు తప్పనిసరిగా ఇవ్వాలి విత్తనములు ఫామ్ డి లో ఇవ్వాలి అన్ని పంటల విత్తనాలు మంచి క్వాలిటీ విత్తనాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి కే బుజ్జి భాయ్, టెక్నికల్ వ్యవసాయ అధికారి ప్రసన్న రంగ లక్ష్మి, ఫర్టిలైజర్ షాపు డీలర్లు పాల్గొన్నారు.

# పోయిన బంగారం అందజేత




అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (జూలై 1): యర్రగొండపాలెం మండలంలోని అయ్యంబోట్లపల్లి గ్రామానికి చెందిన పెదపోగు కోటయ్య అనే వ్యక్తి సోమవారం యర్రగొండపాలెంలోని ఓ బ్యాంకులో గోల్డ్ పెట్టి తన కుటుంబ అవసరార్థం డబ్బులు తీసుకుందామనే క్రమంలో యర్రగొండపాలెం వచ్చాడు పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద సోడా తాగుతూ గోల్డ్ జారవిడుచుకొని వెళ్ళిపోతాడు. బ్యాంకు కి వెళ్లి చూస్తే గోల్డ్ ఉండదు తిరిగి వెళ్లి ఆసోడా బండి దగ్గర వెతుకుతూ ఉండగా సోడా బండి యజమాని ఏమైంది పెద్దాయన అని అడుగగ,ఇక్కడ సోడా తాగుదామని వచ్చి గోల్డ్ పోగొట్టుకున్నాను బ్యాంకు కి వెళ్లి ఎంత చూసినా కనిపించలేదంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. వెంటనే సోడా బండి యజమాని అతను వెళ్ళిపోయిన తర్వాత వేరే వాళ్ళు వచ్చి సోడా తాగిన విషయాన్ని గమనించి సోడా బండి అతనికి ఫోన్ పే చేసిన విషయాన్ని అతనికి చెప్పాడు. వెంటనే పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయగా పట్టణ ఎస్సై పి చౌడయ్య వెంటనే స్పందించి ఫోన్ పే నెంబర్ను ట్రేస్ అవుట్ చేసి ఆ వ్యక్తిని గుర్తించి పట్టుకున్నారు. బాధిత వ్యక్తికి గోల్డ్ అందజేశారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ పోయిన తన బంగారంను వెతికి తనకు అప్పగించేందుకు కృషి చేసిన ఎస్సై పి చౌడయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపనీ
V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
ఎర్ర చందనం వ్యవసాయ భూములు
60 ఎకరాల విస్తీర్ణంలో
కేవలం 746/- కే గజం
సిరి క్షేత్రం
లో పెట్టుబడి తో..
మీ పిల్లల భవిష్యత్తు కు
బంగారు బాటలు వేయండి
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ